క్లుప్తంగా

విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ



సైకిళ్లు అందిస్తున్న సర్పంచ్ వెంకటమ్మ

రామగుండం: అంతర్గాం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థినులకు ఎన్టీపీసీ సీఎస్సార్ సీడీ నిధులతో ఉచితంగా సైకిళ్లు అందజేశారు. సమీప గ్రామాల నుంచి 8వ తరగతి చదువుకునే 17 మంది విద్యార్థినులకు సైకిళ్లు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కుర్ర వెంకటమ్మ విద్యా కమిటీ చైర్మన్ బాణాల రాములు, వైస్ చైర్మన్ ఉమాదేవి, హైస్కూల్ హెచ్ఎం.ఇరుగురాల ఓదెలు, ఉపాధ్యాయులు సంతోష్‌కుమార్, సోమశేఖర్, నాగరత్న, భాస్కర్‌రెడ్డి, హరిప్రసాద్, శ్రీనివాస్, మధుకర్ తదితరులున్నారు.

క్రీడాకారుడికి మక్కాన్‌సింగ్ సన్మానం



తౌఫిక్‌ను సన్మానిస్తున్న మక్కాన్ సింగ్

రామగుండం: అండర్–14 ప్రపంచ స్థాయి క్రీడాపోటీల్లో క్రికెట్‌లో అత్యంత ప్రతిభ కనబరిచి విజేతగా నిలిచి భారతదేశ ఖ్యాతిని గడించిన ఎండీ.తౌఫిక్‌ను సోమవారం స్థానిక రైల్వేస్టేషన్‌లోని క్రీడాకారుడి స్వగృహంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్‌ఠాకూర్ శాలువ, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా క్రీడాకారుడిని అభినందిస్తూ రాబోయే రోజుల్లో అండర్–19లో కూడా ప్రపంచ స్థాయిలో ప్రతిభ కనబరిచి భారతదేశ కీర్తిని చాటిచెప్పాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఈదునూరి హరిప్రసాద్, సిరిశెట్టి సతీష్, ఎండీ.గౌస్‌బాబా, బదావత్ సారయ్యానాయక్, తదితరులు పాల్గొన్నారు.

విధుల్లోకి తీసుకోవాలని మేట్ల వినతి

కాల్వశ్రీరాంపూర్: కరోనా విపత్కర పరిస్థితిల్లో ఉపాధిహామీ పథకంలో సేవలందించిన మేట్‌లను విధుల్లోకి తీసుకుని ఉపాధి కలిపించాలని సోమవారం మేట్‌ల సంఘం నాయకులు ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్, ఎంపీడీవో రామ్మోహానా చారి, ఏపీవో మంజులకు వినతిపత్రాలు ఇచ్చారు. ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగించిన నేపథ్యంలో ఉపాధిహామీ పనులను పకడ్బందీగా నిర్వర్తించామని ప్రస్తుతం ఫీల్డ్ అసిసెంట్లకు విదుల్లోకి తీసుకున్నాక తమను తొలగించడం అన్యాయమని వాపోయారు. ప్రభుత్వం తమను మేట్‌లుగా గుర్తింపు నిస్తూ ఉపాధి కల్పించాలని కోరారు. ఈ విషయమై ఉన్నతాధికారుల దృష్టికి పోతామని ఎంపీపీ, ఎంపీడీవో, ఈజీఎస్ ఏపీవో మేట్‌లకు హామీ ఇచ్చారు.

క్రీడాసామగ్రి అందజేత



సామగ్రి అందిస్తున్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మున్సిపల్ శివారులోని చందపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సోమవారం లయన్స్‌క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ఎలైట్ ఆధ్వర్యంలో క్రీడాసామగ్రిని అందించారు. విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకునేందుకు వీలుగా క్లబ్ ప్రతినిధులు మిట్టపల్లి రవీందర్ స్పోర్ట్స్‌కిట్‌ను కొనుగోలు చేసి అందించారు. విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లోనూ రాణించాలని ప్రెసిడెంట్ సంపత్‌రావు అన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

యోగాలో ఆదర్శ పాఠశాల విద్యార్థిని ప్రతిభ



విద్యార్థినిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్

ఓదెల: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఇంటర్ ఫస్టియర్ విద్యార్థిని జె.స్వరూపిణి గతనెల 25న హిమచల్‌ప్రదేశ్‌లో జరిగిన యోగా పోటీల్లో తృతీయ స్థానంలో నిలిచి రూ.3లక్షల బహుమతి అందుకుంది. ఈ సందర్భంగా స్వరూపిణిని ప్రిన్సిపాల్ జావిద్, ఉపాధ్యాయులు అభినందించారు.

ఘనంగా ముక్కోటి ఏకాదశి

సుల్తానాబాద్/ కాల్వ శ్రీరాంపూర్/ పెద్దపల్లిరూరల్/ జూలపల్లి/ గోదావరిఖనిటౌన్/ పాలకుర్తి/ యైటింక్లయిన్‌కాలనీ/ సుల్తానాబాద్‌రూరల్: ముక్కోటి ఏకాదశి వేడుకలు సోమవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. తెల్లవారు జామునే భక్తులు ఆలయాలకు పోటెత్తారు. ఆలయాల్లో భక్తులకు ఉత్తర ద్వారా దర్శనం కల్పించారు.ఆలయాల్లో ప్రత్యేక పూజలు, పల్లకి సేవలు, శోభాయాత్ర నిర్వహించారు. పెద్దపల్లి, రామగుండం, గోదావరిఖని, మంథని, సుల్తానాబాద్ పట్టణాలు, మండల కేంద్రాలు, అన్ని గ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. వేడుకల్లో భక్తులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



యైటింక్లయిన్ కాలనీ: పూజలో పాల్గొన్న ఆర్జీ–2 జీఎం, ఇతర అధికారులు, భక్తులు



పల్లకిసేవలో అడిషనల్ కలెక్టర్, టీఎన్‌జీవో నాయకులు



సుల్తానాబాద్ వేణుగోపాల స్వామి ఆలయంలో ..



కలెక్టరేట్ సమీపంలోని ఆలయంలో పూజలు



కాల్వశ్రీరాంపూర్‌లో భక్తుల పూజలు



మంథనిలో..



వేంనూర్ వేంకటేశ్వర ఆలయంలో భక్తుల రద్దీ

మున్సిపాలిటీ అభివృద్ధికి మరిన్ని నిధులు



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ శైలజ

మంథని: మున్సిపాలిటీ పరిధిలోని ఆయా వార్డుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు మున్సిపల్ కౌన్సిల్ పలు తీర్మానాలు ఆమోదించింది. సోమవారం సాధారణ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను చైర్‌పర్సన్ పుట్ట శైలజ వెల్లడించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో 14 ఆర్థికసంఘం నిధులతో సైన్స్ ల్యాబ్ నిర్మిస్తామని తెలిపారు. బోయిన్‌పేటకు వెళ్లే దారిలో ఉన్న ఏకో పార్కులో పిల్లలు ఆడుకునే ఆట వస్తువులు మరమ్మతులు, పెయింటింగ్ ఇతర పనులను పట్టణప్రగతి నిధుల నుంచి చెల్లించుటకు ఆమోదం పొందినట్లు తెలిపారు. పురపాలక సంఘం పరిధిలోని ఆయా వార్డుల్లో నీటి సరఫరా పైపులైన్ వేస్తామని, తుమ్మ పొదలు తొలగిస్తామన్నారు. డంపుయార్డు వద్ద చెత్తను తొలగించేందుకు అవసరమైన వస్తు సామగ్రి ఉపయోగించేందుకు తీర్మానించినట్లు తెలిపారు. వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మంత్రి, ఎమ్మెల్యే

సుల్తానాబాద్/ జూలపల్లి: కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు,జూలపల్లి జెడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్ రూపొందించిన 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ భానుప్రసాదరావు, ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి సోమవారం హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. క్యాలెండర్ ప్రభుత్వ సంక్షేమ పథకాలుతో రూపొందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కేసీఆర్ సేవాదళం నాయకులు ఉన్నారు.

లారీ డ్రైవర్లకు సరైన వేతనాలు ఇప్పించాలి



లారీ డ్రైవర్లతో సమావేశమైన కౌశిక హరి

రామగుండం: నియోజకవర్గ పరిధిలో బూడిద రవాణా చేసే లారీ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని బీజేపీ సీనియర్ నాయకుడు, కార్మిక సంఘం నేత కౌశిక హరితో మొరపెట్టుకున్నారు. ఈ మేరకు సోమవారం రామగుండంలోని ఆయన స్వగృహంలో బూడిద లారీ డ్రైవర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కౌశిక హరి మాట్లాడుతూ సమయపాలన లేకుండా, బూడిదతో ఎదురవుతున్న ఆరోగ్య సమస్యలు తదితర సమస్యలతో విధులు నిర్వహిస్తున్న బూడిద లారీ డ్రైవర్ల వేతనాలు, ఇతర హక్కుల విషయమై ఓనర్ల అసోసియేషన్‌తో చర్చించి సరైన వేతనాలు ఇప్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దీనిపై లారీ డ్రైవర్లు సంతృప్తి వ్యక్తం చేస్తూ నూతన సంవత్సరం ఆరంభంలోనే యాజమాన్యాలతో చర్చలు జరిపి తమకు న్యాయమైన వేతన సవరణ ఇప్పించాలని కోరారు.

ఆర్థికశాఖ మంత్రిని కలిసిన జెడ్పీటీసీ



మంత్రి హరీశ్ రావుతో జెడ్పీటీసీ సంధ్యారాణి

గోదావరిఖని: రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి హరీష్‌రావును పాలకుర్తి జెడ్పీటీసీ కందుల సంధ్యారాణి సోమవారం కలిశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి జెడ్పీటీసీని సన్మానించారు.

అయ్యప్పస్వాముల ఆందోళన



ఫిర్యాదు చేస్తున్న అయ్యప్ప స్వాములు

రామగుండం: అయ్యప్ప స్వామిని విమర్శించిన బైరి నరేశ్, రెంజర్ల రాజేశ్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీజేపీ నాయకుడు కౌశిక హరి, కార్పొరేటర్ కౌశిక లత ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు ఆందోళన చేపట్టారు. అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. పాదయాత్రగా పోలీస్‌స్టేషన్‌కు తరలివచ్చి నరేశ్, రాజేశ్‌పై పీడీ యాక్ట్ నమోదు చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో గురుస్వాములు గోపగాని రాములుగౌడ్, పందుల మధునయ్య, ఎస్‌సీఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు బుసిపాక సంతోష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని గంగారం పరిధి ఊశన్నపల్లెలో నాగిరెడ్డి మహేందర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, బాధిత కుటుంబానికి రూ.35 వేల ఆర్థికసాయం అందించి అండగా నిలిచారు నవచైతన్య యూత్ సభ్యులు. నవ యూత్ సభ్యులు సోమవారం నగదు సాయంతోపాటు నిత్యావసర వస్తువులు, బియ్యం అందించారు. కార్యక్రమంలో నవయూత్ క్లబ్ అధ్యక్ష ఉపాధ్యక్షులు ఆకారపు రమణా రెడ్డి, ముస్కు అంజయ్య, ప్రధాన కార్యదర్శి ముస్కు అశోక్, సభ్యులు పాల్గొన్నారు.

రైతులకు సాగు నీరందించడమే ప్రభుత్వ ధ్యేయం

కాల్వశ్రీరాంపూర్: రైతులకు సాగునీరు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్, జెడ్పీటీసీ వంగళ తిరుపతి రెడ్డి అన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి సహకారంతో సోమవారం రేవెల్లి వద్ద నుంచి ఎస్సారెస్పీ కాలువ నీటిని హుస్సేన్‌మియా వాగులోకి మళ్లించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీంతో వాగు పరివాహక ప్రాంతాల రైతులకు సాగునీటి కొరత తీరనుందన్నారు. ఎస్సారెస్పీ కాలువల ద్వారా చివరి భూములకు సాగునీరందంచమే లక్ష్యంగా ఎమ్మెల్యే కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్లు చదువు రాంచంద్రా రెడ్డి, గజవెల్లి పురుషోత్తం, రైతుసమన్వయ సమితి మండల అధ్యక్షుడు దేవయ్య, బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ గొడ్డు రాజకొమురయ్య యాదవ్, పాల్గొన్నారు.

స్కూల్ అదనపు గది నిర్మాణ పనులు ప్రారంభం

సుల్తానాబాద్‌రూరల్: సుల్తానాబాద్ మండలం నారాయణపూర్‌లో మన ఊరు–మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాల అదనపు గది నిర్మాణం కోసం సోమవారం ఎంపీపీ బాలాజీరావు పనులు ప్రారంభించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు గది కోసం రూ.14 లక్షలతో నిర్మాణం చేపడుతున్నట్లు సర్పంచ్ మూల స్వరూప తెలిపారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామారావు, ఎంపీటీసీ రమేశ్, హెచ్ఎం బషీర్, ఏఈ సతీష్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

చిన్నారి వైద్యానికి ఆర్థికసాయం

కోల్‌సిటీ: గోదావరిఖనిలో తెలంగాణ మహిళా మిత్ర స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ ఆధ్వర్యంలో సోమవారం పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. జీబీ సిండ్రోమ్ అనే నరాల వ్యాధితో తల్లడిల్లుతున్న స్థానిక విఠల్‌నగర్‌కు చెందిన ప్రణీత అనే చిన్నారికి, తన మనమడు సాయిశ్రీకర్ జయంతిని పురస్కరించుకొని చంద్రకళ రూ.2వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. చిన్నారిని ఆదుకోవడానికి దాతలు ముందుకు రావాలని చంద్రకళ కోరారు. అనంతరం గాంధీనగర్‌లో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ఆవరణలో శిక్షణ పొందుతున్న మహిళలు, యవతులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో నీడ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు పల్లెర్ల రమేశ్ పాల్గొన్నారు.

సబ్ డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్‌గా అజారుద్దీన్

మంథని: నూతన సబ్ డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్‌గా సయ్యద్ అజారుద్దీన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టాఫీసు పథకాలు ఖాతాదారులకు ప్రయోజనకరంగా ఉన్నాయన్నారు. ప్రతీ ఒక్కరూ పోస్టాఫీసులో ఖాతా కల్గి సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మారుమూల గ్రామాల్లో సైతం పలు రకాల సేవలను అందిస్తున్న సంస్థ పోస్టాఫీసు అన్నారు. పెద్దపల్లి డివిజన్ సూపరిటెండెంట్ వెంకటేశ్వర్లు, గోదావరిఖని సబ్ డివిజన్ ఐపీఓ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

మంత్రిని కలిసిన పద్మశాలీ సంఘం నాయకులు

ధర్మారం: మండలం రచ్చపల్లి గ్రామ పద్మశాలీ సంఘం నూతన పాలకవర్గ సభ్యులు సోమవారం కరీంనగర్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను కలిశారు. ఈ సందర్భంగా మంత్రి పాలకవర్గ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ మోర సుధాకర్, కమిటీ అధ్యక్షుడు గుండ రాజయ్య, ప్రధానకార్యదర్శి మెరుగు లింగయ్య, కోశాధికారి మెరుగు సాగర్, సహాయ కార్యదర్శి ఎనగందుల పోచయ్యతదితరులు పాల్గొన్నారు.

మంత్రులను కలిసిన వివేక్‌పటేల్

పెద్దపల్లిరూరల్: రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ, రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డిని సోమవారం మున్నూరుకాపు యువజనసంఘం రాష్ట్ర కన్వీనర్ ఆకుల స్వామి వివేక్‌పటేల్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

నేటి నుంచి పోలీస్ ప్రీమియర్ లీగ్

రామగిరి: మండలంలోని సెంటినరీకాలనీ జేఎన్టీయూ యూనివర్సిటీ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల క్రీడా మైదానంలో నేటి నుంచి పెద్దపల్లి పోలీస్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు నిర్వహించనున్నట్లు ఎస్సై కటికె రవిప్రసాద్ తెలిపారు. టోర్నమెంట్ పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా పెద్దపల్లి డీసీపీ సీహెచ్.రూపేశ్ హాజరు కానున్నట్లు తెలిపారు. వారం రోజుల పాటు పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు.

అయ్యప్ప స్వామి దీక్షాపరులకు భిక్ష

సుల్తానాబాద్: పట్టణంలోని పూసాల శ్రీ శంభు లింగేశ్వర స్వామి ఆలయంలో అయ్యప్ప స్వామి దీక్షాపరులకు మాజీఎమ్మెల్యే బిరుదురాజమల్లు మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత భిక్షను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో బిరుదు సునీల, ఎం రవీందర్, పురం రమణ, మాటేటి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు

15 వరకు నిత్యాన్నదానం

రామగుండం: పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో ఈనెల 15వ తేదీ వరకు నిత్యాన్నదానం కొనసాగుతుందని గురుస్వాములు పేర్కొన్నారు.

భక్తులకు అందని ప్రసాదం

కమాన్‌పూర్: శ్రీఆదివరహస్వామి ఆలయంలో సోమవారం ముక్కోటి ఏకాదశి వేడుకలకు వచ్చిన భక్తులకు స్వామివారి ప్రసాదం అందకపోవడంతో భక్తులు నిరాశచెందారు. భక్తుల కోసం పులిహోర, సిరప్రసాదం, దద్దోజనం తయారు చేయించగా ఆలయంలో ఉండే కొందరు వారి బంధువులు, తెలిసిన వారికి ఇవ్వడంతో భక్తులకు ప్రసాదం అందలేదు. దీంతో వారు అసంతృప్తి వ్యక్తం చేశారు.

ర్యాంకు సరే... పచ్చదనంపై పట్టింపేదీ?

- పట్టణంలో కానరాని పచ్చదనం
- సుందరీకరణ పూల కుండీలు నిరుపయోగం
- పచ్చదనంపై కొరవడిన అధికారుల పర్యవేక్షణ



నిరుపయోగంగా పూల కుండీలు

రామగుండం: ముమ్మరంగా మొక్కలు నాటండి... నాటడమే ముఖ్యం కాదు సంరక్షించినప్పుడే మెరుగైన ఫలితాలు వస్తాయంటూ బల్దియా అధికారుల ఇచ్చిన ఉపన్యాసాలు క్షేత్ర స్థాయిలో అమలు కావడం లేదు. రామగుండం కార్పొరేషన్ జాతీయ స్థాయిలో స్వచ్ఛ సర్వేక్షణ్‌లో గుర్తింపు పొందేందుకు పోటీ పడుతున్న తరుణంలో కేవలం ప్రజలతో ఓటింగ్ వేసుకునేందుకు అధికారులు చూపిస్తున్న శ్రద్ధ పచ్చదనం, అభివృద్ధిపై చూపించడం లేదనే ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. రైల్వేస్టేషన్‌కు వెళ్లే ప్రధాన రైల్వే ఫ్లైఓవర్‌పై ఇరువైపులా సుమారు వంద పూలకుండీలు ఏర్పాటు చేసి మొక్కలు నాటిన బల్దియా సంరక్షణను మరిచింది. పూల కుండీలు నిరుపయోగంగా మారగా, అధికారుల పర్యవేక్షణ లేక గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేస్తుండడం బాధాకరం. బల్దియా సుందరీకరణలో భాగంగా వంతెనపై భారీగా నిధులు వెచ్చించి ఏర్పాటు చేసిన కుండీలు ఉత్సవ విగ్రహాలుగా మారిపోగా, అధికారులు, కాంట్రాక్టర్లకు మాత్రం కమీషన్ల వర్షం కురిపించిందనే ఆరోపణలు వస్తున్నాయి. అక్కడక్కడ మొక్కలకు మున్సిపల్ ట్యాంకర్‌తో నీళ్లు పడుతూ కాంట్రాక్టరు బిల్లులు దండుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాగా వంతెనపై గుర్తు తెలియని వ్యక్తులు ఫుట్‌పాత్‌లపై కూర్చొని మద్యం సేవించడం, పుట్టిన రోజు వేడుకలలో కేక్‌లు కట్ చేయడం తదితర కార్యక్రమాలతో అర్ధరాత్రి వరకు మద్యం సేవించి విచక్షణ కోల్పోయి కుండీలను ధ్వంసం చేస్తున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. రామగుండం పట్టణ పరిధిలో సుందరీకరణకు వెచ్చించిన నిధుల దుర్వినియోగంపై సమగ్ర విచారణ చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పెండ్యాల మహేశ్ డిమాండ్ చేస్తున్నారు.

శక్తి కేంద్రాలను బలోపేతం చేయాలి



కన్వీనర్‌ను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

ధర్మారం: బీజేపీ బలోపేతం కోసం శక్తి కేంద్రాలను బూత్ కమిటీలు చురుగ్గా పనిచేసేలా చూడాలని బీజేపీ ధర్మపురి నియోజకవర్గ కన్వీనర్ సత్యం అన్నారు. ధర్మారం మండల కేంద్రంలో సోమవారం ముఖ్య కార్యకర్తలు, బూత్ కమిటీ, శక్తి కేంద్రాల ఇన్‌చార్జీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని శక్తి కేంద్రాలను బలోపేతం చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు యాళ్ల తిరుపతిరెడ్డి, దళితమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కాడే సూర్యనారాయణ, బీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మెడవేని శ్రీనివాస్, మండల ప్రధానకార్యదర్శి సంధినేని లక్ష్మణ్, నాయకులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న కార్మికులు

రామగిరి: సింగరేణి వ్యాప్తంగా పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు 11వ వేజ్ బోర్డు సమావేశంలో ప్రత్యేక వేతన ఒప్పందం చేయాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు ప్రత్యేక వేతన ఒప్పందం చేయాలని డిమాండ్ చేస్తూ కాంట్రాక్ట్ కార్మికులు నల్లబ్యాడ్జీలు ధరించి సోమవారం చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బొగ్గు పరిశ్రమలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరికీ వేజ్ బోర్డును వర్తింపజేయాలని ఉద్యమాలు చేస్తున్నా యాజమాన్యం పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో కాంట్రాక్ట్ కార్మికులు సుద్దాల మనోజ్, ఎస్. రజిత, రాజనర్సు,పాల్గొన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణి లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అశోక్ డిమాండ్ చేశారు. సోమవారం ఆర్జీ–2 ఏరియా యైటింక్లయిన్‌కాలనీ వివిధ విభాగాల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులతో కలసి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్, లక్ష్మీ, శంకరన్న, రాజయ్య, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలు పరిశుభ్రంగా ఉండాలి



హైస్కూల్‌లో ఊడుస్తున్న పారిశుధ్య కార్మికులు

సుల్తానాబాద్: ప్రభుత్వ పాఠశాలలో పరిసరాలు శుభ్రంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ నరసింహ కోరారు. సోమవారం సుల్తానాబాద్ ప్రభుత్వ బాలికల హైస్కూల్లో పారిశుధ్య కార్మికులతో శుభ్రం చేయించారు. కార్పొరేట్ పాఠశాలలా మాదిరిగా ప్రభుత్వ పాఠశాలలు ఉండేలా పారిశుధ్య కార్మికులు నిత్యం శుభ్రం చేయాలని సూచించారు. మెరుగైన బోధన ప్రభుత్వం అందిస్తుందని, పరిసరాలు శుభ్రంగా ఉండటం వల్ల విద్యార్థులు తల్లిదండ్రులు విద్యార్థులను ఎక్కువమందిని ప్రభుత్వ పాఠశాలలకు పంపించేలా ఉంటుందని వివరించారు. పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై సైతం ఉందని వివరించారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో అన్నప్రాసన, అక్షరాభ్యాసం

గోదావరిఖనిటౌన్: గోదావరిఖని 25వ డివిజన్ అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం కార్పొరేటర్ నగునూరి సుమలత పిల్లలకు అక్షరాభ్యాసం, అన్నప్రాసనం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్నారులు అంగన్‌వాడీ కేంద్రం నుంచి పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకుంటూ, జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ ఝాన్సీరాణి, ఆయా శారద, మొబీనా, ఆర్‌పీలు పాల్గొన్నారు.

చిన్నారులకు పౌష్టికాహారం పంపిణీ

కోల్‌సిటీ: గోదావరిఖని మార్కండేయ కాలనీలోని కరీంనగర్ ఆశాజ్యోతి ప్రాజెక్ట్ కేంద్రంలో సోమవారం నిరుపేద నిస్సహాయ పిల్లలకు, సింధూర మైనింగ్ కాలేజీలో 2013–16 బ్యాచ్‌లో చదువుకున్న పూర్వ విద్యార్థులు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. తమ స్నేహితుడు దాతు ప్రశాంత్ జయంతి సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులతోపాటు ప్రాజెక్టు కో ఆర్డినేటర్ మిట్టపల్లి లిటిల్ ఔట్‌రీచ్ వర్కర్లు తిరుమల, జ్యోతి పాల్గొన్నారు.

ముత్తారం వైద్యాధికారిగా అమరేందర్

ముత్తారం: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా అమరేందర్ బాధ్యతలు చేపట్టనున్నారు. ఇక్కడ పనిచేసిన వైద్యాధికారి వంశీకృష్ణ బదిలీపై వెళ్లగా రెండు నెలల క్రితం ఇన్‌చార్జి షణ్ముఖ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. ప్రభుత్వం రెగ్యులర్ వైద్యుల నియామకంలో భాగంగా అమరేందర్‌ను ముత్తారం వైద్యాధికారిగా నియమించారు.

కట్లపూల దడి నవలకు గవర్నర్ ప్రశంసలు

గోదావరిఖనిటౌన్: గోదావరిఖని పట్టణానికి చెందిన కవయిత్రి తుమ్మల కల్పనారెడ్డి రచించిన కట్లపూల దడి అనే నవలను ఆదివారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో జరిగిన వేడుకల్లో తెలగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై కవయిత్రి తుమ్మల కల్పనారెడ్డిని ప్రశంసించారు.